ప్రజాశక్తి
గురువారం 30 మే 2024
5
అనంతపురం







హంద్రీనీవాలో కదలికొచ్చేనా..?

◆ ఎక్కడి పనులు అక్కడే ◆ ఐదేళ్లుగా కనిపించని పురోగతి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాకు సాగు, తాగునీటిని అందించే కీలక ప్రాజెక్టు హంద్రీనీవా విస్తరణ పనులు ఎక్కడివక్కడే అన్న చందంగా మారాయి. ప్రధాన కాలువ వెడల్పు పనులు కూడా కదలిక లేకుండా ఉన్నాయి. కేవలం 1800 క్యూసెక్కుల వరకే నీటిని తీసుకునేందుకే పరిమితమై ఉన్నాయి. ఒకవైపు ఈ ప్రాజెక్టు ఆధారంగా అనేక ప్రాంతాలకు నీటిని అందిస్తామని హామీలిచ్చి టెండర్లు కూడా పిలిచారు. ఆ పనుల్లో కూడా కదలికలేకుండా ఉండిపోయాయి.

కమ్యూనిటీ లిఫ్టు, డ్రిప్ ఇరిగేషన్

ఉరవకొండ నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన కమ్యూనిటీ లిఫ్టు అండ్ డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి కర్నాటకలో రామతాల్ ప్రాంతంలో కమ్యూనిటి లిఫ్టు అండ్ డ్రిప్ పద్ధతిలో ప్రాజెక్టును చేపట్టారు. దేశంలోనే ఇది రెండో పెద్ద ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టును రూ.890 కోట్లతో చేపట్టారు. మెగా సంస్థకు ఈ పనులను అప్పగించారు. గడిచిన ఐదేళ్లలో టెండర్లు పున:సమీక్ష పేరుతో ముందుకు కదలకుండా ఉండిపోయింది. ప్రభుత్వ ఆదేశాల్లేక పనులు ముందుకు సాగలేదు.

భైరవానితిప్పకు తప్పని తిప్పలు

హంద్రీనీవా మొదటి దశ చివరి పాయింట్ అయిన జీడిపల్లి నుంచి ఎత్తిపోతల ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సాగు, తాగునీటిని అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును రూపొందించారు. రూ.967 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా 22,323 ఎకరాలకు నీటిని అందివ్వాలన్నది లక్ష్యం. భూసేకరణ పేరుతో గడిచిన ఐదేళ్ల పనులు ముందుకు సాగలేదు. చివరల్లో భూసేకరణకు నిధులు విడుదల చేసినా ఇంకా పూర్తవ లేదు. దీంతో పనులు ముందుకు సాగలేదు.

అటకెక్కిన అప్పర్ పెన్నార్

లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నీరిచ్చే లక్ష్యంతో చేపటిన అప్పర్ పెన్నార్ పనులు అటకెక్కాయి. ఈ పనులను రూ.803.97 కోట్లతో చేపట్టారు. నాలుగు రిజర్వాయర్లు నిర్మిస్తామని ప్రకటన కూడా చేశారు. అయితే ఇప్పటి వరకు భూసేకరణ పూర్తవలేదు. పనులు ముందుకు సాగలేదు.

పుట్టపర్తి ఎత్తిపోతలు..

పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు నీటిని అందించేందుకు రూ.864.8 కోట్లతో పనులు మంజూరయ్యాయి. ఈ పనులును 2022 సెప్టంబర్‌లో అప్పగించారు. ఈపనులూ నత్తనడకన నడుస్తున్నాయి. ముదిగుబ్బ మండలంలో నిర్మించిన జిల్లేడుబండ పనులు అదే తీరున నత్తనడకనే పనులు సాగుతున్నాయి.

ఈ రకంగా ఉమ్మడి జిల్లా అంతటికీ సాగు,తాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన హంద్రీనీవా విస్తరణ పనులు ఎక్కడివక్కడే అన్న చందంగా మారాయి. కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి. రాబోయే కొత్త ప్రభుత్వమైనా ఈ పనుల పురోగతిపై ఏ మేరకు దృష్టి సారిస్తుందో అన్నది చూడాల్సి ఉంది.

38,904 క్వింటాళ్ల విత్తన వేరుశనగ పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో బుధవారం నాటికి 43,812 మంది రైతులకు 38,904 క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ తెలిపారు. సబ్సిడీ వేరుశనగ కాయల కోసం ఆర్‌బికెలో 65,200 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. రైతులకు అవసరం అయ్యేన్ని విత్తన కాయలను సిద్ధం చేసి రైతు భరోసా కేంద్రాలకు పంపామని తెలియజేశారు. రైతులందరికీ విత్తన వేరుశనగ కాయలు అందించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

ధరల మంట

కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. ఏ కూరగాయ కొనలన్నా దాని ధర చుక్కలను తాకుతోంది. గడిచిన వారం రోజులుగా వీటి ధర అమాంతం పెరిగింది. మండుతున్న ఎండల ప్రభావం... ఇటీవల కురిసిన అకాల వర్షాలు కూరగాయల పంటలపై పడింది. దీంతో వీటి ధరలు చుక్కలను తాకుతున్నాయి. అటు చికెన్, మటన్, చేపలు, గుడ్లు ధరలు కూడా పెరిగాయి. ఓ వైపు కూరగాయలు, మరోవైపు మాంసాహారం ధరలు పెరగడంతో పేద, మధ్య, తరగతి ప్రజలపై ధరాభారం పడుతోంది. ధరల మంటతో సామాన్యుడు విలవిల్లాడి పోతున్నాడు.

- ◆ మండిపోతున్న కూరగాయల ధరలు
- ◆ ఆకుకూరల నుంచి అన్ని ధరలకూ రెక్కలు
- ◆ వేసవి ఎండలు, ఇటీవల వర్షాల ప్రభావం
- ◆ చికెన్, మటన్, కోడి గుడ్లదీ అదే పరిస్థితి
- ◆ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరాభారం

ప్రజాశక్తి-హిందూపురం

గత నెలలో కూరగాయల ధరలు సాధారణంగానే ఉన్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి వాటి ధరలు పెరుగుతూ వచ్చాయి. ప్రస్తుతం అన్ని కూరగాయల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. ఎండల ప్రభావంతో కూరగాయల పంటలు దెబ్బ తిన్నాయని, ఫలితంగా దిగు బడులు తగ్గి మార్కెట్‌కు కూరగాయలు రావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. టోకుగా ధరలు పెరిగిపోవడం వల్ల చేసేదిలేక ధరలు పెంచి అమ్మాల్సి వస్తోందని చిన్న వ్యాపారులు అంటున్నారు. రూ.10 మించి ఉండని ఆకుకూర కట్ట ప్రస్తుతం రూ.20కి పెరిగింది. రూ.5 దొరికే కొత్తిమీర రూ.20 పెట్టినా ఒక కట్ట రాని పరిస్థితి ఉంది. టమాట కిలో రూ.40 నుంచి రూ.50కి చేరింది. వంకాయలు కిలో రూ.30 నుంచి రూ.40కి చేరాయి. బీన్స్ రూ.200, బెండకాయలు రూ.40, బీట్ రూట్ రూ.40, బీరకాయాలు రూ.40, అల్లం కిలో రూ.140 నుంచి రూ.160కి పెరిగింది. పచ్చిమిర్చి రూ.70 నుంచి ఏకంగా రూ.100కి పెరిగింది. ఆనపకాయ రూ.10 నుంచి రూ.20కి చేరింది. దొండకాయలు రూ.24 నుంచి రూ.30కి పెరిగింది. అన్నింటి కన్నా మించి చిక్కుడు కాయలు కిలో రూ.150కు పెరిగింది. క్యాబేజీ కిలో రూ.26కు చేరింది. ఇలా మార్కెట్‌లో ప్రతి కూరగాయ ధర పెరిగింది. మంచి వర్షాలు పడి పంటలు చేతికందినప్పుడే ధరలు తగ్గే అవకాశాలు ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు. మొత్తం మీద మార్కెట్‌లో కూరగాయల ధరలు మే నెలలో మండే ఎండలకు తోడుగా మండిపోతున్నాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనే స్థితి లేక గగ్గోలు పెడుతున్నారు.



గడిచిన వారం రోజుల వ్యవధిలో పెరిగిన కూరగాయల ధరల వ్యత్యాసం

కూరగాయ	గతవారం	ప్రస్తుతం
టమోటా	రూ.40	రూ.50
వంకాయ	రూ.30	రూ.40
బీన్స్	రూ.100	రూ.200
బెండ	రూ.25	రూ.40
బీట్‌రూట్	రూ.25	రూ.40
బీరకాయ	రూ.20	రూ.40
పచ్చిమిర్చి	రూ.70	రూ.100
చిక్కుడు	రూ.80	రూ.150
అల్లం(కిలో)	రూ.120	రూ.140
ఆకుకూర	రూ.10	రూ.20
కొత్తిమీర	రూ.5	రూ.20
మాంసాహారం ధరలు		
చికెన్	రూ.220	రూ.300
మటన్	రూ.750	రూ.800

చికెన్ కిలో రూ.300...మటన్ రూ.750..!



కూరగాయల పరిస్థితి అలా ఉంటే మాంసాహారం ధరలు కూడా ఆకాశాన్నంటాయి. ఎప్పుడూ లేనంతగా చికెన్ ఏకంగా రూ.300కు పెరిగింది. నెల రోజుల కిందట చికెన్ కిలో రూ.220 నుంచి రూ.240 వరకు ఉండేది. ఇప్పుడు రూ.300కి చేరింది. ఎండలు, వడగాల్పుల కారణంగా కోళ్లు చనిపోవడం, కొత్త వాటి ఉత్పత్తి తగ్గడంతో చికెన్ ధరలు బాగా పెరిగినట్లు తెలుస్తోంది. దీనికి తోడు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లకు నాన్‌వెజ్ ఐటమ్స్‌తో పెద్దఎత్తున విందులు ఏర్పాటు చేయడంతో చికెన్ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఉన్న నిల్వలన్నీ ఖాళీ అవ్వడం, కోళ్ల ఉత్పత్తి తగ్గిపోవడంతో డిమాండ్‌కు తగిన సప్లయ్ లేకుండా పోయింది. ఫలితంగా కోళ్ల ధరలు పెరిగిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు. నాటుకోడి సైతం కిలో రూ.600 వరకు చేరింది. ఇలా చికెన్ ధరలు పెరిగిపోయాయి. దీంతో పాటు మటన్ సైతం రూ.750 నుంచి రూ.800 వరకు విక్రయిస్తున్నారు. దీంతో నాన్‌వెజ్ ప్రియులకు ఇబ్బందికరంగా మారింది. వాతావరణం పూర్తిగా చల్లబడి వర్షాలు పడ్డాక బ్రాయిలర్ కోళ్ల బ్యాచ్‌లు మళ్లీ పెంచుతారు. అప్పటి దాకా చికెన్ ధరలు తగ్గే అవకాశం లేదని కోళ్ల పరిశ్రమ వర్గాల సమాచారం. ఇక గుడ్ల ధరలు కూడా భారీగానే ఉన్నాయి. ప్రస్తుతం డజను గడ్లు రూ.80 వరకు ఉన్నాయి. గుడ్ల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

కౌంటింగ్ విధులపై అప్రమత్తత అవసరం

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికల కౌంటింగ్ పూర్తి చేసే వరకు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సాధారణ ఎన్నికలు - 2024 కౌంటింగ్‌పై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, తహశీల్దార్‌లు, కౌంటింగ్ సిబ్బందితో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కోసం అధికారులంతా బాధ్యతగా పనిచేయాలన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో 225 సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సిసిటీవీ కెమెరాల నుంచి జేఎన్టీయూలోని హంపి హాస్టల్, కలెక్టరేట్, పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం ఏర్పాటు చేయాలన్నారు. బ్యారీ కేడింగ్, మూమెంట్ ప్లాన్‌ను సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు ఐడి కార్డులను ఇవ్వాలన్నారు. జూన్ రెండవ తేదీన జిల్లాకు కౌంటింగ్ అబ్జర్వర్లు రానున్నారని, ఆరోజు నాటికి కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని రకాల పనులు పూర్తి కావాలని ఆదేశించారు. కౌంటింగ్ అనంతరం ఈవీఎంలన్నీ గోడౌన్‌కు భద్రత నడుమ తరలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనవేరుశనగ ఇవ్వాలి


కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్



వేరుశనగ విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎలాంటి రాజీ లేకుండా నాణ్యమైన వేరుశనగ విత్తనాలను రైతులకు అందించాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు అనంతపురం నగరంలోని గుత్తిరోడ్డులో ఉన్న విజయ ఆగ్రో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను తనిఖీ చేసి, వేరుశనగ విత్తనాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్‌లో విత్తనాల నాణ్యతను వ్యవసాయ శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేయరాదన్నారు. 30 కేజీల బస్తాలో 4 శాతం మాత్రమే సహజసిద్ధమైన పుచ్చు లేదా చెడిపోయినవి ఉండవచ్చని, అంతకుమించి ఉండరాదన్నారు. 70 శాతం విత్తనాలు మొలకలు వచ్చేలా విత్తనాలు నాణ్యతగా ఉండాలని, సెల్లింగ్ శాతం 75 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కే-6 విత్తనాలు కాకుండా ఇతర రకాల వేరుశనగ విత్తనాలను ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం కదిరి, కర్ణాటకలోని వ్యవసాయ పరిశోధన స్థానాలను పరిశీలించాలని తెలిపారు. వచ్చే ఏడాదికి కే-6తోపాటు ఇతర రకాల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రవి, అనంతపురం ఇన్‌ఛార్జి ఏవో సోమశేఖర్, వ్యవసాయ అధికారి సాయిలక్ష్మి పాల్గొన్నారు.



చెట్లుపై ఉన్న ఎలుగుబంటి

ఉంతకల్లులో ఎలుగుబంటి హల్‌చల్

భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల పరిధిలోని ఉంతతకల్లు గ్రామంలోకి ఎలుగుబంటి బుధవారం నాడు హల్‌చల్ చేసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామంలో తిరుగాడింది. వీధుల గుండా అది నడుచుకుంటూ వెళ్లింది. ఒక్కసారిగా భయాందోళనకు గురైన గ్రామస్తులు దానిని బెదరగొట్టి గ్రామం నుంచి తరిమేసే ప్రయత్నం చేశారు. గ్రామస్తులు తరమడంతో ఎలుగుబంటి కంపచెట్టు ఎక్కి కూర్చుంది. ఈ విషయం తెలుసుకున్న బొమ్మనహాల్ ఎస్ఐ శ్రీనివాసులు, వన్యప్రాణుల సంరక్షణ అధికారులు ఉంతకల్లు గ్రామానికి చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎలుగుబంటిని పట్టుకునేందుకు అధికారులు ప్రయత్నించారు. అయినా అది దొరకలేదు. అటుఇటు చెట్లు దూకుతూ ఎలుగుబంటి అటవీ సిబ్బందికి దొరకుండా పారిపోయింది. అధికారులు స్పందించి ఎలుగుబంటి గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఉంతకల్లు గ్రామస్తులు కోరుతున్నారు.

పనిముట్లు లేక కార్మికులకు అవస్థలు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేసే మున్సిపల్ కార్మికులకు పనిముట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని ఆరు సర్కిళ్ల పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో గేట్‌మీటింగ్ నిర్వహించి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్మికులు వారి సమస్యలను తెలియజేశారు. పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్న నేపథ్యంలో పని భారం అధికంగా ఉంటోందన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు పట్టించుకోవడం లేదన్నారు. మహిళలకు సంబంధించి తోపుడు బండ్లు, పరకలు, కసువు ఎత్తడానికి ఒక టబ్, ఒక రేకు ఇవ్వకుండా సంవత్సరాల తరబడి కార్మికులను ఇబ్బంది గురి చేస్తున్నారని తెలియజేశారు. తోపుడుబండ్లతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. చక్రాలు సరిగా లేని తోపుడుబండ్లతో తోసుకుంటూ వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కోవిడ్, మలేరియా, గార్బేజ్, క్లాప్ ఆటో డ్రైవర్లు, కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంపై అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడకపోతే కార్పొరేషన్, కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.



గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న కార్మికులు

అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దు

గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో పటిష్ట నిఘా- ఎస్పీ గౌతమి శాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు. సమస్యలు సష్టించే వారిని ముందుగా గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. బుధవారం ఉదయం ఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో అక్కడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఫుట్ పెట్రోలింగ్‌లు, గ్రామసభలు, కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్లపై దష్టి సారించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్, ఆ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇటుకలపల్లి సిఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ మునీర్ అహ్మద్ పాల్గొన్నారు.



ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధి గురించి పోలీసు సిబ్బందితో అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ గౌతమిశాలి

గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో పటిష్ట నిఘా: ఎస్పీ

అనంతపురం క్రైం : కౌంటింగ్ నేపథ్యంలో సమస్యాత్మక, ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో ఎలాంటి హింసాత్మక ఘటనలకూ తావులేకుండా ముందస్తుగా పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచామని ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. అల్లర్లు, ఘర్షణలకు దిగేందుకు సిద్ధపడుతున్న మూకల కదలికలు, కార్యకలాపాలను ముందుగానే డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి సద్దుమణిచేందుకు ముందస్తు చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే తాడిపత్రి, అనంతపురం, అనంతపురం రూరల్ సబ్ డివిజన్లలో డ్రోన్ కెమెరాల పెట్రోలింగ్ ప్రారంభించామని, మిగితా ప్రాంతాల్లో కూడా నిర్వహిస్తామన్నారు. అపరిచుతులు, అనుమానితుల సంచరింపు, ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెదిరింపులు, కవ్వింపు చర్యలు, వైరి వర్గాలు తలపడటం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అణచి వేస్తామన్నారు. 144 సెక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం నిషేధమన్నారు.

నేడు ఏపీ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాక

ప్రజాశక్తి-అనంతపురం

ప్రభుత్వ సబ్సిడీ విత్తన పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో గురువారం నాడు ఏపీ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివప్రసాద్ జిల్లాకు రానున్నారు. వేరుశనగ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించనున్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో విత్తన పంపిణీ, సీడ్ ప్రాసెసింగ్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించనున్నట్లు ఏపీ సీడ్స్ వర్గాలు తెలిపాయి.

అశ్వ వాహనంపై శ్రీవారు

ప్రజాశక్తి ఉరవకొండ

పెన్నహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం 9వ రోజు స్వామివారు అశ్వవాహనంపై మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కలిదోషాలకు దూరంగా చేస్తాడని భక్తుల నమ్మకం. అన్ని వాహన సేవల్లో ఉభయ దేవేరులతో కలిసి విహరించే శ్రీవారు అశ్వ వాహనంపై మాత్రం ఒక్కరే విహరించడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహన అధికారి విజయ్ కుమార్, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



అశ్వవాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

రంగు మారిన మొక్కజొన్న..!

కొనుగోలుకు ముందుకురాని వ్యాపారులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు పదివేల మంది రైతులు మొక్కజొన్న పంట సాగు చేశారు. పంట కోత సమయంలో తుఫాను ప్రభావంతో మొక్కజొన్న గింజలు రంగు మారాయి. దీంతో కొనుగోలు చేయడానికి వ్యాపారులు ఎవరూ ముందుకురావడం లేదు. రైతులు పొలాల వద్ద విత్తనాలను ఆరబెట్టి తేమశాతం తగ్గిన తర్వాత వ్యాపారులు ఎవరైనా వస్తారేమో అని ఎదురుచూస్తున్నారు. బొమ్మనహాల్, దేవగిరి, ఉద్దేహాల్, కురవల్లి, కులగానల్లి, శ్రీధర్‌ఘట్ట, గోనెహాళ్ తదితర గ్రామాల్లో కోత కోసిన మొక్క జొన్న పంట ప్రస్తుతం రైతుల వద్ద ఉంది. వీరందరూ కూడా తమ పంట కొనుగోలుకు ఎవరైనా వస్తారని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ పంటను మద్దతుధరతో కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



మొక్కజొన్నను ఆరబెడుతున్న రైతులు

In The Court of The MACT Prl. District Judge, Ananthapuramu
M.V.O.P. No: 258/2023
Between :
Anke Anitha. ...**Petitioner**
And
Monu and others ...**Respondents**
Notice to Respondent No:1 and 2
R1: Monu S/o Girraj Singh, Major, Vill Bangara Chalesar, Etmadpur, Agra, Uttara Pradesh 282006 (Driver of the Eicher vehicle bearing No. NL-01-AE-9914)
R2: Shanti Transport co.Ltd Forest Colony, Kohima, Nagaland-797001. (Owner of the Eicher vehicle bearing No. NL-01-AE-9914)
Where as the petitioner has filed a claim petition against you and the same is posted to 18-06-2024 for your appearance. you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 18-06-2024 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte.
(By order of the court)
D. Shafiulla,Advocate,
Ananthapuramu Cell: 9700019711.

In The Court of The MACT Prl. District Judge, Ananthapuramu
M.V.O.P. No: 262/2023
Between :
Anke Anitha. and others ...**Petitioners**
And
Monu and others ...**Respondents**
Notice to Respondent No:1 and 2
R1:Monu S/o Girraj Singh, Major, Vill Bangara Chalesar, Etmadpur, Agra, Uttara Pradesh 282006 (Driver of the Eicher vehicle bearing No. NL-01-AE-9914)
R2: Shanti Transport co.Ltd Forest Colony, Kohima, Nagaland-797001. (Owner of the Eicher vehicle bearing No. NL-01-AE-9914)
Where as the petitioner has filed a claim petition against you and the same is posted to 18-06-2024 for your appearance. you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 18-06-2024 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte..
(By order of the court)
D. Shafiulla,Advocate,
Ananthapuramu Cell: 9700019711.

In The Court of The Prl. District Judge, Ananthapuramu
(in the Matter of obtaining Permission to Sell The property of minor Modupalli Sai Sneha)
G.W.O.P. No:29/2024
Between :
Modupalli kavitha W/o Late M.Krishna Murthy, R/of D.No:1-190, 1st Road, Ananthapuramu ...**Petitioner**
And
To Whon So Even it May Concern
...**Respondent**
ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు కేసులో మైనరు అయిన Modupalli Sai Sneha కు సంబంధించిన ఆస్తిలో మైనరుకు గల భాగము అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీదాఖలు చేసియున్నారు. సదరి కేసు18/06/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.
SCHEDULE
Item No.1:
Property situated at Narayanapuram village polam, Narayanapuram Panchayath limits, Anantapuramu Rural Mandal, Anantapuramu District, within the SRD of Anantapuramu Rural and RD of Anantapuramu.
Govt-Dry. S.No.160/5, Ac.4-90 paiki Plot No.464. Ac.0.05 1/2 or 0.022
Bounded by:
East: Plot No.487, **West:** 30 feet main road, **North:** Cross roads, **South:** Plot No.465.
Measuring: East-West: 40 feet or 12.19 Mtrs, **North-South:** 60 feet or 18,29 Mtrs.
Item No.2:
Property situated at Anantapuramu village polam,, Anantapuramu Rural Mandal, Anantapuramu District, within the SRD of Anantapuramu Rural and RD of Anantapuramu.
Govt-Dry. S.No.342-1A. Ac.6-12 paiki, Ac.0.05.509 or 0.022 Hrs. Plot No.14,
Bounded by:
East: Plot No.15, **West:** Plot No.13, **North:** 33 feet road, **South:** Land bearing S.No.344 and 342.
Measuring: East-West: 40 feet or 12.19 Mtrs, **North-South:** 60 feet or 18.29 Mtrs.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
D.MANOJ KUMAR, Advocate, Ananthapuramu, Cell:9398121272

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.2/2024
Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road, Ananthapuram Town- 515001. (A.P)
...**Applicant**
And
1) Sri. Somara Purandhara
2) Sri. Dhanunjaya ...**Respondents**
Notice to Respondent No.1 & 2
R.1:Somara Purandhara S/o S.Jayasimha, aged 24 yrs, Somara Publications, D.No.6-5-545, Ramnagar, Ananthapuramu town-515001. Mobile: 9553459898
R.2:Somara Dhanunjaya S/o S.Jallappa, aged 40 yrs, D.No.6-5-545, Ramnagar, Ananthapuramu town-515001.
పై నెంబరు కేసులో 1వ మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం మరియు సమాధానం వేయడానికి 21/06/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596



నాయకులు, అభ్యర్థులతో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి

ఓట్ల లెక్కింపుపై అవగాహన

ప్రజాశక్తి-రాయదుర్గం

జూన్ 4వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పాటించాల్సిన విధివిధానాలపై ఎన్నికల అధికారులు బుధవారం నాడు అవగాహన సమావేశం నిర్వహించారు. రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని ఎస్.కరుణకుమారి అధ్యక్షతన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపు 22 రౌండ్లలో జరుగుతుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ తలుపులు ఉదయం ఏడు గంటలకు తెరుస్తారన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి వచ్చే వారు తప్పనిసరిగా ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డును కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు.

In The Court of The IInd Addl. Junior Civil Judge, Ananthapuramu
O.S. No: 831/2021
Between :
C.Kiran Kumar Reddy ...**Plaintiff**
And
S.Narayanamma ...**Defendent**
Notice to Defendent
To:
S.Narayanamma W/o S.Lakshmanna, R/of D.No:19-209, Rani Nagar, Old Town, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 27/06/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
K.CHANDRASEKHARA RAO,
Advocate, Anantapuramu.
Cell:9848504780

In The Court of The Prl. District Judge, Ananthapuramu
E.P. No:146/2023 in A.A. No:1386/2022
Between :
M/s TVS Credit Services Ltd.Chennai, Rep by its Legal Manager, Ananthapuramu
...**Decree Holder**
And
1.Sadda Gaddi Adenna S/o Sajappa
2.Sadda Gaddi Chinna Nallappa S/o Adenna both are R/at D.No:1-213, Kanampalli (V) Garladinne (M), Kothapalli-B.O, Ananthapuramu Dist.
3.Sadda Gaddi Sreramulu S/o Sadda Gaddi Subbanna R/of D.No:2-25, Kanampalli (V) Garladinne (M), Kothapalli B.O, Ananthapuramu Dist.
...**Judgement Debtors**
వేలం ప్రకటన
అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు 1వ J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెల్పిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు 27/06/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
(Owner of the Property J.Dr No:1)
The Property Situated Within The Limits of Kanampalli Village, Garladinne Mandal Within The R.D. of Pamidi and Rd of Ananthapuramu. The Details are Furnished here Under,
Babu: Dry Land, **Sy No.**125, **Extent:**3.7200, **Khata** No:446 **Bounded by:**East:Full,West:Full, North:Full, South:Full,
D.Hr.Value Rs.1,40,000/-
Amina Value Rs.70,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
K.CHANDRA SEKHAR RAO, Advocate, Ananthapuramu

In The Court of The Prl. District Judge, Ananthapuramu
G.W.O.P. No:33/2024
(in the Matter of property relating to the minors 1.S.Manha Afnan, 2.Shaik Mysha Afnan)
Between :
S.Vazeeda Tabusum W/o Late Babajan, D.No:7-198-1, Bhairava Nagar, Extension, Ananthapuramu ...**Petitioner**
And
Nil.. ...**Respondent**
ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు కేసులో మైనర్లు అయిన S.Manha Afnan, & Shaik Mysha Afnan లకు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీదాఖలు చేసియున్నారు. సదరి కేసు13/06/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.
SCHEDULE
Property situated in the RD and SRD of Anantapuramu and within the village panchayat limits of Kakkalapalli, Babu.Viv: Govt.Dry; S.No:22; Ac.21.85 cents out of it Ac.20.00 cents out of it Ac.10.00 cents out of it Ac.0.36.32 cents; Plot Nos:142, 160, 161, 179, 183, 271, 162, 159, 143 out of it Ac.0.03.67-cents or 0.014Hs; Plot No:160, Bounded by: East-Plot No:161; South-Plot No:159; West-Plot No:142; North-Road; Measurements: East-West: 32 feet or 9.75 meters; North-South: 50feet or 15.25 meters; Total: 177.77 sq.yards.
A.SURESH KUMAR, Advocate, Ananthapuramu, Cell:9440204098

In The Court of The IInd Addl.Junior Civil Judge, Ananthapuramu
O.S. No. 150/2023
Between:
UCO Bank Rep by its Branch Manager, Raju Road, Ananthapuramu ...**Plaintiff**
AND
1.M.Narendra Babu,
2.M.Nageswara Rao ...**Defendants**
Notice to Defendent No:1 & 2
D1:M.Narendra Babu S/o M.Nageswara Rao,
D2:M.Nageswara Rao S/o Not Known, Both are R/at D.No:7-323, Maheswara Road, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 27/06/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
T.RAJARAM, Advocate, Anantapuramu. Cell:9440286323

ఎరువులు, విత్తనదుకాణాల తనిఖీ


అనంతపురంలో ఎరువులు దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలో ఎరువులు, విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. అనంతపురం వ్యవసాయ డివిజన్ ఎడిఎ ఎం.రవి ఆధ్వర్యంలో అనంతపురం బస్టాండ్ సమీపంలోని శ్రావణి ఎంటర్‌ప్రైజెస్, శ్రీధర్ ఫెర్టిలైజర్, శ్రీలేఖ ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. శ్రావణి ఎంటర్‌ప్రైజెస్‌లో వివిధ కారణాలు చేత 2,710 విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు ఎడిఎ తెలిపారు. వీటి వీలువ రూ.41,98,085 ఉంటుందన్నారు. ఈ తనిఖీల్లో అనంతపురం మండలం ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారి జి.సోమశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు.

పామిడి: మండల కేంద్రంలోని మంజునాథ, షిర్డీ సాయి ఫర్టిలైజర్స్, సంకల్ప్ స్టోర్లను మండల వ్యవసాయాధికారి లీలా వసుంధర బుధవారం తనిఖీ చేశారు. సంకల్ప్ స్టోర్‌లో పత్తి విత్తనాలు, ధర్మాగోల్డ్, ప్లాటినం, గాయత్రి గోల్డ్ రకాలు బిజి-2 స్టాకు బుక్కుల్లో వివరాలు నమోదు చేయనట్లు గుర్తించారు. రైతులకు సంతకాలతో కూడిన బిల్లులను వేయని కారణంగా వాటిని అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులను ఇచ్చారు.

రాయదుర్గం రూరల్ : రాయదుర్గం ఏడీఏ లక్ష్మా నాయక్, ఎఒ మహేంద్రతో కలిసి పట్టణంలోని ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలను తనిఖీలో భాగంగా రెండు దుకాణాలను పరిశీలించారు. విత్తనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతులకు కొనుగోలు బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని వ్యాపారులకు సూచించారు. స్టాకు రిజిస్టర్లు ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. ప్రభుత్వం ధ్రువీకరించబడిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, అలా కాకుండా వేరేవాటిని అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిన్నారులకు సాయి ట్రస్ట్ చేయూత

పజాశక్తి -అనంతపురం

మార్చి 24వ తేదీన అనంతపురంలో కామంధుల చేతిలో బలైన గర్భవతి అంజలి పిల్లలకు సాయి ట్రస్ట్ అండగా నిలిచింది. అనంతపురం కలెక్టర్ ఆఫీస్‌కు ఎదురుగా ఉన్నా ఫెర్రర్ విగ్రహం వద్ద ఎన్నో సంవత్సరాలుగా జీవిస్తున్న ఐదు నెలల గర్భవతి అంజలి కొందరి ఆటవిక చేష్టలకు బలైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆమె భర్త కూడా జైలుకెళ్లాడు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ఇద్దరూ లేని అంజలి ముగ్గురు పిల్లలకు జిల్లా యంత్రాంగం సహకారంతో ఆశ్రయం కల్పించారు. ఇద్దరు కుమారులు సాయి(9 సంవత్సరాలు) చరణ్ (10 సంవత్సరాలు) జీవని అనాథ శరణాలయంలో తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేశారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటి సహకారంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కడపలోని ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ వసతి గృహంలో ఈ నెల 7వ తేదిన చేర్పించారు. అందులో భాగంగా సాయిట్రస్ట్ వ్యవస్థాపకులు విజయసాయి కుమార్, బుధవారం నాడు కడపకు వెళ్లి పిల్లలను పరామర్శించారు. వారికి కావాల్సిన దుస్తువులు, నిత్యావసరాలను అందించి వచ్చారు.


చిన్నారులతో మాట్లాడుతున్న సాయిట్రస్ట్ వ్యవస్థాపకులు

'దగ్గుపాటి ప్రసాద్ గెలుపు ఖాయం'


దగ్గుపాటి ప్రసాద్‌తో మాట్లాడుతున్న లక్ష్మినరసింహులు

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా టిడిపి నుంచి దగ్గుపాటి ప్రసాద్ గెలుపు ఖాయం అని టిఎన్‌టియుసి అనంతపురం జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు తెలిపారు. బుధవారం దగ్గుపాటి ప్రసాద్‌ను టీడీపీ అర్బన్ కార్యాలయంలో పోతుల కుల్వంత్ స్వరూప్‌తో పాటు కలిశారు. రాష్ట్రం బాగు కోసం ప్రజలు చంద్రబాబు నాయుడు నాయకత్వం కోరుకున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

ORDER 21 RULE 66 C.P.C.
మహారాజశ్రీ II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI కోర్టులో
E.P. 1/2023 IN O.S. 324/2018
Between:
M/s. Coromandel Internationals Ltd..
Rep by G.P.A. Holder K. Sivarama Krishna /
... వాది/DHR
Vs
1). M/s. New Sri Jayalakshmi Devamma Fertilisers, Rep. by Partner Medum Ramesh Babu
2). Medum Ramesh Babu
3). Medum Umamaheswari
.... ప్రతివాది / JDRS
Sale Notice to Judgment Debtor -
Medum Ramesh Babu S/o Vasudeva Rao, R/o. Door No. 22-83, Ambarapu Street, Old Town, Near Beerappa Temple, ANANTHAPURAM within the Jurisdiction of the Junior Civil Judge, Ananthapuram.
Whereas the above named Decree Holder filed an E.P. for recovery of E.P. amount of Rs. 50, 78, 840/- and the same is posted for serving of sale notice to you on 21-06-2024.
You are hereby directed to appear in person or through your Advocate on 21-06-2024 at 10.30 a.m. before the above said Court to answer the said claim of application. Failing which the matter will be decided in your absence and made set ex parte.
G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Plaintiff
ADONI-518301.Cell: 9848048424

ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా కక్షిదారురాలు అయిన కె.అంజినమ్మ W/o Late కె.సుబ్బన్న, నివాసం:17/1-172, వేణుగోపాల్ నగర్, అనంతపురం టౌన్ అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంటు నెం:2036/1993 తేది:17/04/1993 కె.అంజినమ్మ భర్త లేట్ కె.సుబ్బన్న, అనంతపురం గారి పేరుతో ఉన్న ఒరిజినల్ పత్రం అనంతపురం రూరల్, కళ్యాణదుర్గం రోడ్డు, బాలాజి విల్లాస్ దగ్గరకు మోటరు సైకిల్‌లో వెళుతుండగా పోగొట్టుకున్నానని ఈ విషయము అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది వున్నామని, కావున తమ వద్ద ఒరిజినల్ పత్రము నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రం గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపల మాకు తెలుపుగోరుచున్నాము.
షెడ్యూలు
అనంతపురం రి॥డి॥అనంతపురం సబ్॥డి॥కి చేరిన అనంతపురం గ్రామ పొలం అనంతపురం మునిసిపల్ పరిధిలోని ఆస్తి వివరం.
బాబువివరం: సర్కారుతరి, సర్వే నెం:180/2, ఏ.సీ:0.88 పైకి, **ఏ.సీ:**0.05.5, **హెచ్.యస్:**0.022,
చెక్కుబంది: తూర్పు:సర్వే నెం:180/3లో జమీను,
దక్షణం:రోడ్డు, పడమర: నీ యొక్క సొంత జమీను,
ఉత్తరం:నీ యొక్క సొంత జమీను,
కె.పద్మనారాయణ రెడ్డి, అడ్వకేట్,
అనంతపురం, సెల్:8341263618

ఆకుల రఘురామయ్యకు పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న ఆకుల రఘురామయ్య

ప్రజాశక్తి-నార్పల

భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో నార్పలకు చెందిన ఆకుల రఘురామయ్యకు ఎన్టీఆర్ స్మారక జాతీయ కవితా పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. స్ఫూర్తి ప్రదాతలైన మహనీయులు, మహామహులను కవితా కుసుమాలతో అర్చిస్తూ 'జ్ఞాపకాల పొరల్లో' అనే స్మృతి కవితా సంపుటాన్ని ఆకుల రఘురామయ్య ఇటీవలే ప్రచురణ చేశారు. ఈ మేరకు ఎన్టీఆర్ 101 జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు ఎన్టీఆర్ స్మారక జాతీయ పురస్కారాన్ని అందించారు. ప్రముఖ నిర్మాత, దర్శకుడు, సినిమాటోగ్రాఫర్, ఎన్టీఆర్ తనయుడు నందమూరి మోహనకష్ణ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి.జనార్దన్ చేతుల మీదుగా ఆకుల రఘురామయ్య ఈ అవార్డును అందుకున్నారు. భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఛైర్మన్ కళారత్న డా॥బిక్కికృష్ణ సభాధ్యక్షులుగా జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నందమూరి మోహనరూపా, ఐఆర్ఎస్ ఎం.నరసింహప్ప, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, కంఠంనేని రవిశంకర్ పాల్గొన్నారు.

సీనియర్ జిల్లా జట్టుకు తాడిపత్రి కుర్రాడు


మహేందర్ రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

అనంతపురం జిల్లా క్రికెట్ జట్టుకు తాడిపత్రికి చెందిన తవిశాల మహేందర్ రెడ్డి ఎంపిక అయినట్లు తాడిపత్రి ఆర్డీటీ క్రికెట్ క్యాంప్ కోచ్ భార్గవ్ తెలియజేశారు. మహేందర్ రెడ్డి గతంలో U-14 ,U-16, U-19 రాష్ట్రస్థాయి జట్టు సభ్యుడిగా కొనసాగారు. అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపిక అయ్యాడు. మే 28 నుంచి జూన్ 3వ తేదీ వరకు కడపలో జరిగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ అంతర్ జిల్లాల టోర్నమెంట్లలో మహేందర్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. మహేందర్ రెడ్డి ఎంపిక పట్ల ఏటీఎల్ లలితమ్మ, సీనియర్ కోచ్ సాదిక్ వలి, ఆర్‌డిటి క్రికెట్ కోచ్ భార్గవ్, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

2వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనకాయలు

ప్రజాశక్తి-సింగనమల

శింగనమల మండలానికి 2వేల సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు వచ్చినట్లు వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు. కె-61800 క్వింటాళ్లు, కదిరి,లేపాక్షి రకం 100 క్వింటాళ్లు, టిసిజిఎస్-1694 రకం 100 క్వింటాళ్లు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 2066 మంది రైతులకు 1797.30 క్వింటాళ్ల కె-6 వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశామన్నారు.


ఘటనా స్థలం పడి ఉన్న ఆటో.. కారు

కారు, ఆటో ఢీ – ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణ శివారులోని మాసినేని పాఠశాల సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. బెంగళూరు నుంచి మంత్రాలయంకు వెళ్తున్న కారును గుత్తి వైపు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ఆటో ఢీకొని బోల్తా పడింది. ప్రమాదంలో ఆటో డ్రైవర్, కారులో ప్రయాణిస్తున్న లక్ష్మీ కిరణ్, శర్వారీ కెఎల్.సరస్వతిబాయి, వీరసింహ, లక్ష్మిలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు ఆటో డ్రైవర్‌ను మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కె.లక్ష్మీనారాయణ రెడ్డి మూడు రోజుల క్రితం బోరు విషయంలో రైతుల మధ్య జరిగిన ఘర్షణలో మతి చెందారు. మృతుని కుటుంబాన్ని వైసిపి నాయకులతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి బుధవారం పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట ఎంఈఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ దిద్దికుంట కేశవరెడ్డి ఉన్నారు.

ఫుట్‌బాల్ కోచ్ జాకోబ్ మృతి

ప్రజాశక్తి-గుత్తి


జాకోబ్ (ఫైల్‌ఫొటో)

పట్టణంలోని తురకపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న ఫుట్‌బాల్ కోచ్ జాకోబ్ (62) బుధవారం మృతి చెందాడు. జాకోబ్ ఫుట్ బాల్‌తో పాటు క్రికెట్, బ్యాట్మింటన్, కోకో, సాఫ్ట్‌బాల్, వాలీబాల్ క్రీడలు ఆడడడంతో పాటు యువతకు శిక్షణ ఇచ్చేవాడు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఆయన మృతికి పలువురు క్రీడాకారులు సంతాపం తెలిపారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోనినార్పల -1, 2, 3, 4, నాయనపల్లి, నడిమి దొడ్డి, కేసేపల్లి, చామలూరు రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు శివ ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి చెన్నవీరస్వామితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. రైతుభరోసా కేంద్రాల్లోని రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. రాయితీ వేరుశనగ విత్తనంకు సంబంధించిన రిజిస్ట్రేషన్, సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. రాయితీ వేరుశనగను తీసుకున్న రైతులతో విత్తన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతుభరోసా కేంద్రం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంచి సాగుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలియజేశారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం : సిఐ

ప్రజాశక్తి-ఉరవకొండ

ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం.సురేష్ బాబు సూచించారు. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం నాడు కౌకుంట్ల పిహెచ్‌సి వైద్యాధికారి అనికేత్ ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత రోగ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దోమలు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ కుమార్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, వైద్య సిబ్బంది గోవిందు, నాగరత్న, వరలక్ష్మి, రాధిక, శభాన్‌బేగం, నాగరాజు, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నార్పల : మండల కేంద్రంలోని మసీదు కట్ట కాలనీ చెందిన మాదిగ బయన్న(42) బుధవారం గుండె పోటు మతి చెందారు. బయ్యన్న ఎమ్మార్పీస్ నార్పల మండల ఉపాధ్యక్షులుగా కష్ణ మాదిగ నాయకత్వంలో చురుగ్గా పని చేశారు. బయన్న మృతి విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు రంగాపురం పుల్లప్ప, హనుమంతు, గంగయ్య, భీరప్ప తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

అనంతలో పోలీసుల కవాతు


అనంతపురంలో కవాతు చేస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం : అనంతపురం వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సంగమేశ్వర సర్కిల్, అశోక్ నగర్, హౌసింగ్ బోర్డు, నవోదయ కాలనీ, శారదానగర్‌లోని ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక కాలనీలు, ప్రాంతాల్లో కవాతు కొనసాగింది. కార్డెన్‌సెర్చ్‌లో భాగంగా ఆయా కాలనీలలో ఉన్న పాత కేసుల్లోని నిందితులు, రౌడీషీటర్ల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. కౌంటింగ్ నేపథ్యంలో ఎవరూ అల్లర్లు, గొడవలు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని వన్‌టౌన్ సిఐ రెడ్డప్ప సూచించారు. ఈ కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ సింగ్, సిఐలు తిరుపతి ఉదయ్ సింగ్, మీనా, నగర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో గ్రామాల్లో నిఘా

పుట్లూరు: జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తున్న సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. బుధవారం నాడు మండల పరిధిలోని గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల, ఎస్.గూడూరు, కొండాపురం, కడవకల్లు, మడుగుపల్లి, వెల్లుట్ల తదితర గ్రామాల్లో ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో గ్రామాల్లో తనిఖీ నిర్వహించారు. ఎస్ఐ హేమాద్రి మాట్లాడుతూ కౌంటింగ్ అయిపోయిన వారం రోజులపాటు డ్రోన్ కెమెరాలతో గ్రామాల్లో నిఘా ఉంటుందన్నారు.

పెద్దఎక్కలూరులో కార్డన్‌సెర్చ్

పెద్దపప్పూరు : మండల పరిధిలోని పెద్దఎక్కలూరు గ్రామంలో ఎస్ఐ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సిబ్బందితో కలిసి గ్రామంలో పరిసరాలను తనిఖీ చేశారు. రౌడీ షీటర్లు, పాతనేరస్తుల ఇళ్లను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం అయ్యారు. గ్రామంలో ఎవరూ కక్షల జోలికెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఘర్షణలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మహాదేవన్, అశోక్ కుమార్, శివారెడ్డి పాల్గొన్నారు.